క్లుప్తంగా

విద్యార్థులకు కంటి పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు శనివారం వైద్యులు కంటిపరీక్షలు నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించిదృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ అనిత తెలిపారు. ప్రాథమిక దశలోనే కంటి సమస్యలను గుర్తించి నివారించే దిశగా పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం దస్తగిరమ్మ, ఆప్తమాలజిస్ట్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సచివాలయంలోనూ నగదు రహిత లావాదేవీలు



మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ అబ్దుల్‌ఖాలీక్

గడివేముల: మండలంలోని ప్రతి సచివాలయంలోనూ నగదు రహిత లావాదేవీలు జరపాలని ఈఓపీఆర్డీ అబ్దుల్‌ఖాలీక్ తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులకు నగదు రహిత లావాదేవీలపై సమావేశం నిర్వహించారు. ఈఓఆర్డీ మాట్లాడుతూ ఇక నుంచి గ్రామపంచాయతీకి పన్నులను నేరుగా ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయాలన్నారు. ఇప్పటికే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజేశ్వర్‌రెడ్డి, జయసాయితేజ, తారకేశ్వరీ, రంగడు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి



రోగులకు సూచనలిస్తున్న డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు (న్యూటౌన్): సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు, మలేరియా, డెంగీ, చికున్ గున్యా, స్వైన్‌ఫ్లూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం కర్నూలు మండలం ఆయుష్ దత్తత గ్రామం పసుపులలో 'ఆయుష్ గ్రామ్' వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల దరిచేరవని సూచించారు. అన్ని రకాల ఆకుకూరలు, చిరుధన్యాలు, బలవర్ధకమైన పోషక విలువల ఆహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు అశోకా విద్యార్థినులు

కల్లూరు: దూపాడు సమీపంలోని అశోకా మహిళ ఇంజినీరింగ్ విద్యార్థినిలు ఎ.నేహ, బి.జ్యోతి రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.నవీన్ తెలిపారు. శనివారం రగ్బీ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి.రామాంజనేయులు ఆధ్వర్యంలో కర్నూలులో జిల్లా స్థాయి అండర్-17 మహిళల రగ్బీ టీమ్‌ల ఎంపిక జరిగింది. ఈ పోటీలలో విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి జిల్లాస్థాయి రగ్బీ మహిళ టీమ్‌కు ఎంపికయ్యారు. అక్టోబర్ 1, 2న కర్నూలు జరిగే రాష్ట్రసాయి పోటీలో జిల్లా జట్టు తరుపున పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థినిలను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లాస్థాయి యోగా పోటీలకు విద్యార్థుల ఎంపిక



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పాణ్యం: మండల పరిధిలోని కొణిదేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినిలు అండర్-14 యోగా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రసూల్‌ఖాన్ తెలిపారు. శనివారం పాణ్యంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడల్లో గౌతమీ, హారీఫా, నవీన్ ప్రతిభ చాటి జిల్లా యోగా కాంపిటీషన్ పోటీలకు ఎంపికై టనట్లు ఆయన చెప్పారు. విద్యార్థులతో పాటు వ్యాయమ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

గ్రామాల అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

● ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

గూడూరు రూరల్: గ్రామాల అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని పెంచికలపాడు, మునగాల గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శనివారం ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్టణాలతో సమానంగా గ్రామాల్లో మౌలిక వసుతులు కల్పిస్తుందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి అందించడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించి పేదల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారన్నారు. వివక్షకు అవకాశం లేకుండా అర్హతే ప్రమాణికంగా తీసుకుని చిత్తశుద్ధితో లంచాల ప్రవస్థాన లేకుండా పథకాలను అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జల్ జీవన్ మిషన్ కింద పెంచికలపాడు, మునగాల, బూడిదపాడు గ్రామాల్లో రూ. 1.70 కోట్లతో తాగునీటి ట్యాంకులు, పైపులైన్ వంటి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకుకొస్తే పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



మునగాలలో ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ సభ్యులు మౌలాలి, గిరిజోన్, సర్పంచ్‌లు లతమ్మ, గోపాల్, వైస్ ఎంపీపీ మరియమ్మ, నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, పీఎస్ అస్లాం, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కోడుమూరు రూరల్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం కోడుమూరులోని మాలవీధిలో జలజీవన్ మిషన్ కింద రూ.కోటి 40లక్షలతో నిర్మించనున్న నీటి ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి నిధులను కేటాయించడంతో పాటు, పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాలు, వలంటరీ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. టీడీపీ అధినేత చంద్రబాబు రూ.371కోట్ల ప్రజల సొమ్మును అక్రమంగా కాజేసినందుకే జైలుకెళ్లారని, బాబు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బాబు అరెస్ట్ అక్రమమంటూ ఆ పార్టీ నేతలు రోడ్డెక్కి గగ్గోలు పెట్టడం అవివేకమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, డీఈఈ ఏడుకొండలు, ఏఈ ప్రసాద్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, సర్పంచు బాలక్రిష్ణ, జోనల్ ఇంచార్జి లాయర్ ప్రభాకర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్, స్థానిక నేతలు అద్దుగల రాజశేఖర రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అయ్యప్ప పాల్గొన్నారు.



కోడుమూరులో నీటి ట్యాంకు నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

కల్లూరు: ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహమిస్తుందని ఏపీడీ లక్ష్మన్న, ఉద్యాన శాఖ అధికారి మధన్‌మోహన్ గౌడ్ అన్నారు. శనివారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్‌లో పండ్ల తోటపై ఉపాధి సిబ్బంది, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి జాబ్ కార్డు ఉండి అర్హులైన రైతులకు పండ్ల తోటల సాగుకు మామిడి, సపోట, జామ, డ్రాగన్ ఫ్రూట్, బత్తయి, నిమ్మ, మల్లె, రోజ్ తదితర మొక్కలను రాయితీ కింద అందిస్తున్నామన్నారు. అలాగే రెండు సంవత్సరాలు మెటీరియల్, నిర్వహణ ఖర్చులు అందజేస్తామన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

సి.బెళగల్: గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు (పీఎస్‌లు), గ్రామ సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని ఈఓఆర్డీ సందీప్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీలలో డిజిట్ పేమేంట్స్ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ల (డీఏల)కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ మాట్లాడుతూ పంచాయతీలలో నగదురహిత లావాదేవీల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డిజిటల్ స్కీన్‌తో శిక్షకులు పంచాయతీల డిజిటల్ నిర్వహణపై అవగాహన కల్పించారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

కర్నూలు (న్యూటౌన్): చెన్నై- సూరత్ నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన రైతులందరికీ రెవెన్యూ రికార్డులు పరిశీలించి నష్టపరిహారం చెల్లిస్తామని కర్నూలు ఆర్డీఓ సి హరిప్రసాద్ అన్నారు. శనివారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో చెన్నై-సూరత్ నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చెన్నై-సూరత్ నేషనల్ హైవేలో దాదాపు 180 ఎకరాలకు సంబంధించి 98 మంది రైతుల భూములు ఉన్నాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 60 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించిందన్నారు. ఇంకా 120 మంది రైతులకు సంబంధించిన భూములను రెవెన్యూ రికార్డులను పరిశీలించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని ఆర్ఓఆర్, ఆర్ఎస్ఆర్ ప్రకారం భూములు కోల్పోయిన వారందరికీ పరిహారం వస్తుందని చెప్పారు. కర్నూలు రూరల్ తహసీల్దార్ శివరాముడు, వీఆర్ఓలు ఆంజనేయులు, నాయుడు, రైతులు పాల్గొన్నారు.



గ్రామ సభలో రికార్డులను పరిశీలిస్తున్న కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్

పంట నమోదుకు నెలాఖరు వరకు గడువు

పాణ్యం : ఈ-పంట నమోదుకు ఈనెల 30వ తేదీ వరకు గడువున్నట్లు నంద్యాల ఏడీఏ రాజశేఖర్ తెలిపారు. శనివారం మండలంలోని కొణిదేడు, తమ్మరాజుపల్లె, కొలురు, పాణ్యం గ్రామాల్లో పంట నమోదును పరిశీలించారు. అనంతరం పాణ్యంలోని ఆర్‌బీకేలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్‌బీకే సిబ్బంది ఈ-పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఈ- కేవైసీ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే ఈ-పంట నమోదు 90శాతం పూర్తి చేశామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి, నమోదు చేయించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

ఆర్బీకేల్లో ఎరువులు

ప్రభుత్వం రైతులకు ఆయా గ్రామాల్లోకే ఎరువులు సరఫరా చేస్తుందని ఏడీఏ తెలిపారు. ప్రతి ఆర్బీకేలో 220-250 మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రైతులకు సొంత గ్రామంలోనే అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రశాంత్‌కుమార్, యామిని, చంద్రకళ, మునిశ్వరి, ప్రియంకా తదితరులు పాల్గొన్నారు.



తమ్మరాజుపల్లెలో ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ రాజశేఖర్

బాలల సాహిత్యం చాలా విలువైనది

కోడుమూరు రూరల్ : బాలల సాహిత్యం చాలా విలువైనదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అమడగుంట్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని అమడగుంట్ల హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడు డా.ఎం.హరికిషన్ రచించిన దెబ్బకు ఏడుమంది, కనుక్కోండి చూద్దాం, చేయి చేయి కలుపుదాం, చిన్ను మిన్ను సాహసగాధ వంటి బాలల పుస్తకాలను అమడగుంట్ల కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వల్ల బాలబాలికల్లో సృజనాత్మకత పెంపొందడంతో పాటు, నూతన ఆవిష్కరణలు రూపొందించేందుకు నాంది పలుకుతుందన్నారు. అనంతరం పుస్తకాల రచయిత, ఉపాధ్యాయుడు డా.ఎం.హరికిషన్‌ను అతిథులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం అనంతయ్య యాదవ్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, మోహన్, చిన్నావుల రాజారెడ్డి, రామాంజినేయులు పాల్గొన్నారు.



బాలల సాహిత్య పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అమడగుంట్ల కృష్ణారెడ్డి

భవనాలు ప్రారంభానికి సిద్ధం

సి.బెళగల్: మండల పరిధిలోని బురాన్‌దొడ్డి గ్రామంలో నూతన ప్రభుత్వ భవనాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని మండల పంచాయతీరాజ్ ఇన్‌చార్జ్ ఏఈ గంగరాజు తెలిపారు. గొల్లలదొడ్డి గ్రామానికి వెళ్లే దారిలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, అదేవిధంగా రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో నియోజకవర్గ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఏఈ తెలియజేశారు. ఈ మేరకు పూర్తయిన నూతన భవనాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్ తదితరులు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శులు మహానంది, ముందరింటి వెంకటేష్, స్థానిక నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇంజినీర్ అసిస్టెంట్ శాంతి, పీఆర్ వర్కిన్‌స్పెక్టర్ పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలలో పురోగతి సాధించాలి

సి.బెళగల్: జగనన్న కాలనీలలో జరుగుతున్న గృహ నిర్మాణాలలో పురోగతి సాధించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన మండల హౌసింగ్ ఏఈ కలిసి మండల పరిధిలోని కంబదహాల గ్రామంలో పర్యటించారు. జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులు, హౌసింగ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి నిర్మాణాలలో పురోగతి వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, ఉద్యోగులు హాజరును పరిశీలించారు. అదేవిధంగా హౌసింగ్ లబ్ధిదారులు, అధికారులు, ఉద్యోగులతో ఆయన సచివాలయంలో సమావేశమయ్యారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారాలను వివరించారు. సమావేశంలో హౌసింగ్ సిబ్బంది రంగన్న, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోనా వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

సి.బెళగల్: మండల పరిధిలోని క్రిష్ణదొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోనా వేంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోనా వేంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యాక్రమాలను చేపట్టారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

కోడుమూరు రూరల్ : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రామగిడ్డయ్య సూచించారు. శనివారం మండలంలోని లద్దగిరి, అనుగొండ గ్రామాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రామగిడ్డయ్య పర్యటించి ఆయా గ్రామాల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిని, కుటుంబాన్ని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఏఎన్ఎంలు, వలంటరీలు సర్వే నిర్వహిస్తున్నప్పుడు ఆ ఇళ్ల పరిధిలో ఎవ్వరైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే బీపీ, షుగర్, గల్ల, మలేరియా, డెంగీ, హిమోగ్లోబిన్ వంటి ఏడు రకాల పరీక్షలను నిర్వహించి వారి వివరాలను యాప్‌లో నమోదు చేయాన్నారు. హెల్త్ క్యాంపులో స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులను అందజేయాలన్నారు. అలాగే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న డా.రామగిడ్డయ్య

'కిల్కారి మెసేజ్'పై అవగాహన కల్పించాలి



వ్యాధి నిరోధక టీకాలను పరిశీలిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

ఓర్వకల్లు : వైద్య ఆరోగ్య శాఖలో మాతా శిశు సేవలను బలోపేతం చేసేదిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 'కిల్కారి మెసేజ్' విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల (డీఐఓ) అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. శనివారం నన్నూరు గ్రామ సచివాలయంలో కిల్కారి మెసేజ్ విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గర్భిణులకు 4వ మాసం నుంచి కాన్పు తర్వాత ఒక సంవత్సరం వరకు వారానికి ఒకసారి మధ్యాహ్నం 1.30 గంటలకు వాయిస్ మెసేజ్ వస్తుందన్నారు. ఏదేని కారణం వల్ల గర్భిణి/ తల్లి వాయిస్ మెసేజ్ వినలేకపోయినచో తర్వాత 14423 నెంబర్‌కు ఫోన్ చేసి వాయిస్ మెసేజ్‌ను వినవచ్చని తెలిపారు. ఈ కాల్ పూర్తిగా ఉచితమని, ఎలాంటి చార్జీలు ఉండవని స్పష్టం చేశారు. కిల్కారి రాష్ట్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కీర్తి మాట్లాడుతూ.. కిల్కారి వాయిస్ మెసేజ్‌ల ద్వారా మాతృ ఆరోగ్య సేవలు, శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవల గురించి సలహాలు, సూచనలు ఫ్రీ రికార్డు వాయిస్ మెసేజ్ రూపంలో వస్తుందని తెలిపారు. ఈ విధానంపై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం నన్నూరు సచివాలయంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాఘవులు, హెచ్ఈఈఓ శ్రీనివాసులు, జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడా పోటీలు ప్రారంభం

పాణ్యం : మండల కేంద్రమైన పాణ్యంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి క్రీడలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్రీడలను ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. క్రీడల్లో పాణ్యం, ఓర్వకల్లు, గడివేముల, కల్లూరు మండలాలకు సంబంధించి బాలబాలికలు 624 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో చైర్మన్ కవిత, హెచ్ఎం సునీత, ఎంఈఓలు కోటయ్య, సుబ్రహ్మణ్యం, కరుణాకర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ చంద్రావతమ్మ, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉసేన్‌బీ



జిల్లా కోర్టు సమీపంలో కొలువైన గణపయ్య



గౌలీ గేరిలో



వడ్డేగేరిలో



చిత్తారి వీధిలో మాలగేరిలో



చిత్తారివీధి శివగాలి వీరాంజనేయస్వామి ఆలయం వద్ద ...



ఎస్ నాగప్ప వీధిలో....

బహు రూపాయా.. భక్త వల్లభా

కర్నూలు కల్చరల్: వినాయక నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కర్నూలు నగరంలో ఆరో రోజు శనివారం వినాయకుని ఆలయాలతో పాటు గణనాథుని మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద గణపతి హోమాలు, అర్చనలు, సామూహిక కుంకుమార్చనలు, విష్ణు, లలితా సహస్ర పారాయణాలు జరి గాయి. భజనలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించారు. పిల్లలు, మహిళలకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. కర్నూలు నగర పాలక సంస్థ వద్ద ఏర్పాటు చేసిన పూజల్లో నగర మేయర్ బీవై రామయ్య, కమిషనర్ భార్గవ తేజ, 8, 43వ వార్డు ల్లోని వినాయక మండపాల వద్ద వినాయకునికి నిర్వహించిన పూజల్లో కేడీసీసీబీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయ మనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పాల్గొ న్నారు. శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు.



దండేగేరిలో కొలువైన గణనాథుడు



43వ వార్డులో వినాయక మండపం వద్ద కేడీసీసీబీ చైర్‌పర్సన్ విజయమనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు